


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011, 9603969335 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి: 04 సంచిక: 42 ఆదివారం అక్టోబరు 18, 2026 వెల: రూ.4.00







# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి: 04 సంచిక: 42 ఆదివారం అక్టోబరు 18, 2026 వెల: రూ.4.00


# మన దునియా ఎఫెక్ట్

# వేట ఏటీఎం చోరీ నిందితుల కోసం

## ఏటీఎం చోరీ కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలతో

**మన దునియా, కామారెడ్డి జిల్లా :అక్టోబర్ 17**

**పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. స్థానికంగా ఉన్న సీసీ పటేజీలను పరిశీలించిన పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చినట్టుగా తెలు స్తోంది. సీసీ పుటేజీ ఆధారంగా విచారణ కోసం ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ప్ర స్తుతం ఆ బృందాలు నిందితుల వేటలో ఉన్నట్లుగా తెలుస్తోంది.**

**సస్పెన్షన్, ఛార్జి మెమోలు మన దునియా ఎఫెక్ట్**

ఏటీఎం చోరీ సమయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన నలుగురు హోంగార్డులపై సస్పెన్షన్ వేటు వేయడంతో పాటు ఓ ఏఎస్సై, కానిస్టేబుళ్లకు ఛార్జీమెమోలు సైతం జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని సిబ్బందిపై చర్యలతో మరోసారి తీవ్ర హెచ్చరిక జారీ చేసినట్టుగా పోలీస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ చర్యలతో జిల్లాలోని పోలీస్ సిబ్బందిలో ఒక్కసారిగా కలకలం రేగింది. చోరే కేసు విచారణ పూర్తయ్యే వరకు మరికొందరిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

**ప్రత్యేక బృందాల ఏర్పాటు**

**ఏటీఎం చోరీ ఎస్పీ ఆదేశాలతో పోలీసులు దరడ్స్**

**గాంధారి ఏటీఎం**

చోరీ జిల్లాలో కలకలం సృష్టించింది. ముఖ్యంగా పోలీసు అధికారుల పనితీరును వేలెత్తి చూపేలా చోరీ జరిగిందన్న ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో చోరీ కేసును జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన నలుగురు హోంగార్డులపై సస్పెన్షన్ వేటు వేయడంతో పాటు ఓ ఏఎస్సై, కానిస్టేబుళ్లకు సైతం జారీ చేశారు. అలాగే పలు బృందాల్లో ఇతర రాష్ట్రాల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి.గాంధారి ఏటీఎం చోరీని సీరియస్ గా తీసుకున్న పోలీసు శాఖ “ ఇప్పటికే పలువురు పోలీస్ సిబ్బంది సస్పెండ్.. ఛార్జి మెమో జారీ విచారణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుల గుర్తింపు

**చేసేందుకు ప్రత్యేక**

ఛార్జి మెమోలు విచారణకు సైతం బృందాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఒక్కో బృందానికి ఒక్కో పనిని అప్పగించారని, సీసీ పుటేజీల పరిశీలన, అనుమానితుల గుర్తింపు, పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు తెలుస్తోంది. నిందితుల కోసం బీహార్, రాజస్థాన్ రాష్ట్రాలకు ప్రత్యేక బృందాలు వెళ్లినట్టుగా విశ్వసనీయ సమాచారం.





మన దునియా

ఏటీఎం దోపిడీ ఎఫెక్ట్?..

నలుగురు హోంగార్డులు సస్పెన్షన్?..

ఏఎస్సై, కానిస్టేబుల్?కు ఛార్జ్?మెమో..!

epaper.manaduniya.com | 14 Oct, 2026 | Page: 3 | Clip ID: C-939629

For more details, visit epaper.manaduniya.com


మన దునియా

రెచ్చిపోతున్న ఏటీఎం దొంగలు..

రూ.లక్షల్లో నగదు క్షణాల్లో మాయం

భారీ దొంగతనం పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏటీఎం దొంగల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.

epaper.manaduniya.com | 12 Oct, 2026 | Page: 2 | Clip ID: C-691687

For more details, visit epaper.manaduniya.com

**సీసీ కెమెరాల ఆధారంగా..**

చోరీ జరిగిన సమయంలో స్థానికంగా ఉన్న సీసీ పుటేజీ లను పరిశీలించిన పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చిన ప్రస్తుతం పోలీసులకు కీలక ఆధారాలు దొరికినట్టుగా తెలుస్తోంది. నిందితుల వేటలో ఉన్న బృందాలు త్వరలోనే వారిని పట్టుకునే అవకాశం ఉందని పోలీస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. చోరీ జరిగిన తీరు, నిందితులు తప్పించుకునే మార్గం వంటి అంశాలపై

**ఇతర రాష్ట్రాలకు జిల్లా పోలీసు బృందాలు!**

ట్టుగా తెలుస్తోంది. ఏటీఎం సమీపంలోని దుకాణాలు, ప్రధాన రహదారిపై ఉన్న కెమెరాల్లో నిందితులు కదలికలు రికార్డ్ అయినట్టు సమాచారం. వారు వచ్చిన వాహనం, దాని నంబర్ ప్లేట్, వారు ధరించిన దుస్తులు, ముఖాలు వంటి ఆధారాలను పోలీసులు సేకరించినట్టు తెలుస్తోంది.

**ఇతర రాష్ట్రాలకు..**

చోరీ చేసిన నిందితులు ఇతర రాష్ట్రాలకు పారిపోయి ఉండే అవకాశం ఉండటంతో జిల్లా పోలీసు బృందాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి గాలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా పొరుగు రాష్ట్రాల్లోని అనుమానిత ప్రాంతా ల్లో గాలిస్తున్నారని, అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుని విచారణ జరుపుతున్నారని తెలుస్తోంది. గతంలో ఇలాంటి ఏటీఎం చోరీల్లో పాల్గొన్న ముఠా పనేనా అనే కోణంలోనూ విచారణ జరుగుతోందని చెబుతున్నారు.

**త్వరలో కేసును కొలిక్కి తెచ్చే అవకాశాలు**

పూర్తి స్పష్టత వచ్చిందని, కేసును త్వరలోనే కొలిక్కి తెచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబు తున్నట్టు సమాచారం. నిందితులను పట్టుకుంటేనే పోలీసులపై వచ్చిన ఆరోపణలు తొలగిపోతాయని పోలీస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి..

---



# చాలా రకాలుగా

# మిల్క్ కల్తీ..?

**కల్తీ పాలను ఇంటి వద్దనే ఎలా గుర్తించాలంటే**

**నిజామాబాద్ జిల్లా**

**మన దునియా ప్రతినిధి:**

ప్రస్తుత ప్రపంచంలో ప్రతిదీ కల్తీమయం అయిపోయింది. నిత్యావసరాలు అన్నీ కల్తీ అవుతున్నాయి. ముఖ్యంగా డైలీ పిల్లల నుంచి పెద్దల వరకు అవసరం అయ్యే పాలలో నీరు, యూరియా, డిటర్జెంట్లు వంటి హానికర పదార్థాలు కలుపుతారు. ఇంటి వద్ద సాధారణ పరీక్షలతో కల్తీని గుర్తించవచ్చు. కల్తీ పాలు తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కిడ్నీ, కాలేయ నష్టాలు కలుగుతాయి. అనుమానం వస్తే స్థానిక ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి.పాల కల్తీ అనేది నేటి సమాజంలో ఒక తీవ్రమైన సమస్యగా మారింది. పాలను సాధారణంగా సంపూర్ణ ఆహారంగా భావిస్తారు. అయితే, మనకు అందుతున్న పాలు ఎంతవరకు స్వచ్ఛంగా, నాణ్యంగా ఉన్నాయనే సందేహాలు రోజురోజుకు తీవ్రం అవుతున్నాయి. పాలను ఎలా కల్తీ చేస్తారు, కల్తీని ఎలా గుర్తించాలి, ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి, ఎవరికి ఫిర్యాదు చేయాలి అనే అంశాలను ఈ కథనంలో తెలుసుకుందాం. ఆర్థిక లాభం కోసం కొందరు పాల వ్యాపారులు పాలలో నాసిరకం లేదా హానికర పదార్థాలను కలుపుతున్నారని నిపుణులు చెబుతున్నారు. పాల కల్తీ అనేక రకాలుగా జరుగుతుందని, వాటిని కొన్ని సాధారణ పరీక్షలతో గుర్తించవచ్చని ఆయన వివరించారు.

సాధారణంగా పాలలో నీరు, యూరియా, డిటర్జెంట్లు, ఫార్మలిన్, హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటివి కలుపుతారు. పాల పరిమాణం పెంచడానికి నీరు, తాజాగా కనిపించడానికి ఫార్మలిన్, హైడ్రోజన్ పెరాక్సైడ్, ప్రొటీన్ ఎక్కువగా కనిపించడానికి యూరియా, కొవ్వు ఎక్కువగా చూపడానికి చౌక నూనెలు, నురుగు ఎక్కువగా కనిపించడానికి డిటర్జెంట్లు వాడుతారు. ఇంట్లోనే పాలు కల్తీ అయ్యాయో లేదో గుర్తించడానికి కొన్ని చిట్కాలున్నాయి.


☞ మిగతా 3 లో

# చాలా రకాలుగా మిల్క్ కల్తీ..?

# కల్తీ పాలను ఇంటి వద్దనే ఎలా గుర్తించాలంటే

మొదటిపేజీ తరువాయి



### •నీరు కలిపారా?

కొద్దిగా పాలను ప్లేట్ లేదా టైల్స్‌పై పోసి గమనించాలి. స్వచ్ఛమైన పాలు మందంగా, నెమ్మదిగా ప్రవహిస్తాయి. నీరు కలిపిన పాలు వేగంగా జారిపోతాయి.

### డిటర్జెంట్ ఉందా?

బాటిల్లో పాలు తీసుకుని తక్కువ నీటితో షేక్ చేయాలి. స్వచ్ఛమైన పాలు పలుచగా, తక్కువ నురుగు వస్తాయి. డిటర్జెంట్ కలిపిన పాలు ఎక్కువ నురుగును ఉత్పత్తి చేస్తాయి.

### సింథటిక్ పాలు?

అరచేతిలో కొన్ని పాలు పోసి రుద్దినప్పుడు స్వచ్ఛమైన పాలు మృదువుగా, సహజంగా ఉంటాయి. సింథటిక్ పాలు సబ్బులా జారుడుగా, అసహజ ఫీలింగ్‌ను ఇస్తాయి.
ఇవి ప్రాథమిక సూచనలు మాత్రమేనని, కచ్చితమైన నిర్ధారణకు ల్యాబ్ పరీక్షలు అవసరమని నిపుణులు చెబుతున్నారు. లాక్టోమీటర్ ద్వారా పాల నాణ్యతను త్వరగా తెలుసుకోవచ్చని, ఇది పాల సాంద్రతను కొలుస్తుందని వివరిస్తున్నారు. నీరు కలిపితే సాంద్రత తగ్గుతుంది, ఘన పదార్థాలు కలిపితే సాంద్రత పెరుగుతుంది. అయితే, రసాయనాల కల్తీని లాక్టోమీటర్ నేరుగా గుర్తించదు. పూర్తి నిర్ధారణకు ల్యాబ్‌లో కొవ్వు శాతం, ఘన పదార్థాలు (సాలిడ్స్ నాట్ ఫ్యాట్), మైక్రోబయాలజికల్ పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కల్తీ పాలను తాగడం లేదా వాటితో తయారైన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. జీర్ణ సమస్యలు, హానికర సూక్ష్మజీవుల పెరుగుదల, దీర్ఘకాలిక కిడ్నీ, కాలేయ సమస్యలు వీటిలో ప్రధానమైనవి. నీరు కలిపిన పాలు జీర్ణ సమస్యలకు, యూరియా కిడ్నీపై ఒత్తిడికి, నష్టానికి, డిటర్జెంట్లు పేగుల వాపు, గ్యాస్ట్రైటిస్‌కు దారితీస్తాయి. ఫార్మలిన్ విషపూరితమై, కాలేయం, కిడ్నీలకు ప్రమాదకరం. స్టార్చ్ విరేచనాలు కలిగిస్తుంది, మధుమేహ రోగులకు మరింత ప్రమాదకరం. హైడ్రోజన్ పెరాక్సైడ్ తీవ్రమైన జీర్ణ సమస్యలకు కారణమవుతుంది. పాలలో కల్తీ జరిగిందని అనుమానం వస్తే, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలియక ఎవరైనా తీసుకుంటే వాంతులు, విరేచనాలు, తలనొప్పి వంటి లక్షణాలను గమనించాలి. పిల్లలు, గర్భిణులు అయితే వెంటనే వైద్యులను సంప్రదించడం తప్పనిసరి. కల్తీ అనుమానం ఉంటే ఆ పాలను సీల్ చేసి, వెంటనే స్థానిక ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి. వినియోగదారుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే ఈ కల్తీ చర్యలను ఆహార మోసంగా పరిగణిస్తారు.






# సద్దుల బతుకమ్మను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**మన దునియా,హనుమకొండ జిల్లా:అక్టోబర్ 17**



హనుమకొండ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకాంక్షించారు. ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని మహిళలందరికీ శనివారం ఒక ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువుటద్దమని అభివర్ణించారు. ప్రకృతిని ప్రేమిస్తూ, పూలను దేవతగా కొలిచే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని తెలిపారు. మహిళలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలను నింపాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకాంక్షించారు.

# దసరా ఉత్సవాల నేపథ్యంలో ట్రైసిటీలో ట్రాఫిక్ ఆంక్షలు

## 20న మధ్యాహ్నం 3 గంటల నుంచి 21న తెల్లవారుజామున 3 గంటల వరకు అమలు

## భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు.. భక్తుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు

**మన దునియా,వరంగల్:అక్టోబర్ 17**

వరంగల్: వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల నేపథ్యంలో ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. ఈ నెల 20న మధ్యాహ్నం 3 గంటల నుంచి 21న తెల్లవారుజామున 3 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. దసరా ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించనున్నట్లు పేర్కొన్నారు.

### భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు

ఖమ్మం నుంచి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్, ఐనవోలు ఆర్చ్, వెంకటాపురం, కరుణాపురం మీదుగా ప్రయాణించాలని సూచించారు. కరీంనగర్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలు కేయూసీ, పెద్దమ్మగడ్డ, హనుమాన్ జంక్షన్, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లాలని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వైపు వెళ్లే వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నెలు క్రాస్ మీదుగా ప్రయాణించాలని సూచించారు.

### భక్తుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్

దసరా ఉత్సవాల సందర్భంగా ఉర్సుగుట్టకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. హనుమకొండ హంటర్ రోడ్ నుంచి వచ్చే వాహనాలను కొలంబో ఆసుపత్రి, బీఆర్ నగర్ ఎదురుగా ఉన్న గానుగ ఆయిల్ పాయింట్ వద్ద పార్కింగ్ చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఆకుతోట ఫంక్షన్ హాల్, నాని గార్డెన్, జేఎస్ఎం స్కూల్ వద్ద కూడా పార్కింగ్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. కడిపికొండ నుంచి వచ్చే వాహనాలకు భారత్ పెట్రోల్ పంపు వద్ద, ఆర్టీవో జంక్షన్ నుంచి వచ్చే వాహనాలకు లక్ష్మీ ఫంక్షన్ హాల్ ఓపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కళాశాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కరీమాబాద్ నుంచి వచ్చే వాహనాలను భీరన్న గుడి సమీపంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.



### ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి

దసరా ఉత్సవాల సందర్భంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు వాహనదారులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత కోరారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు నిర్దేశించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేసి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఒక పూట కూర కోసం ఏడేళ్లు జైలు పాలు కావద్దు

## అడవిలో కరెంట్ తీగలు పెట్టి మీ కుటుంబాలను రోడ్డున పడేయొద్దు

**ఇందల్వాయి మన దునియా ప్రతినిధి:నిజామాబాద్ జిల్లా అక్టోబర్. 17**

ఇందల్వాయి మండల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కొండాపూర్ బీట్ అడవి ప్రాంతంలో అనుమానితులు సంచరించినట్లు సమాచారం అందడంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్ ఆధర్యంలో అడవి అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు అడవిలో చెట్టు చెట్టు తిరుగుతూ క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్ మాట్లాడుతూ ఒకపూట కూర కోసం తేడాలు జైలు పాలు కావద్దని అడవిలో మీరు పెట్టిన కరెంటు తీగలు ఉన్నాయి తోటి మనుషుల ప్రాణాలకే ఆ కొండ ప్రాణాలకు కూడా ముప్పుగా మారొచ్చని ఆయన అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే జైలు పాలైతే మీ పిల్లల భవిష్యత్తు రోడ్డు మీద పడుతుందని ఆయన హెచ్చరించారు. అడవి భూములను అక్రమించిన టేకు చెట్లను నరికిన వన్యప్రాణాలను వెంటాడి చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు అడవి సంపదలను మన్య ప్రాణాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ గాలింపు చర్యల్లో సెక్షన్ ఆఫీసర్ తో పాటు బీట్ ఆఫీసర్లు పాల్గొని అడవి ప్రాంతమంతా ప్రస్తుతం తనిఖీలు నిర్వహించారు.





# సౌదీ అరేబియాలో ప్రమాదవశాత్తు జగిత్యాల జిల్లా యువకుడు మృతి,

## మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి పంపించేందుకు సాటా రియాద్ కృషి

**రియాద్, సౌదీ అరేబియా:**

సౌదీ అరేబియాలోని జిజాన్ ప్రాంతంలో ఘోర ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన యువకుడు కాశిరెడ్డి రాకేష్ మృతి చెందారు, కోరుట్ల మండలం, యాకీనిపూర్ గ్రామానికి చెందినవారు.రాకేష్ సౌదీ అరేబియాలో రిగ్గర్‌గా, అంటే భారీ పరికరాలు మరియు యంత్రాల సహాయంతో బరువైన వస్తువులను ఎత్తడం, తరలించడం వంటి పనులు చేసే కార్మికుడిగా పని చేస్తున్నారు. విధుల్లో భాగంగా జీఆర్‌పీ పైపుల మార్గం వద్ద పనిచేస్తున్న సమయంలో క్రేన్‌కు సంబంధించిన ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పైపు ఆయనపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.

### కుటుంబానికి అండగా సాటా రియాద్

ఈ విషాద ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అదే ప్రాంతంలో నివసిస్తున్న, రాయికల్‌కు చెందిన శ్రీ దాసరి శ్రీనివాస్, శ్రీని హ్యూమానిటీ సర్వీస్ వాట్సాప్ సమూహ సభ్యుడు, సౌదీ అరేబియా తెలుగు సంఘం రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ కి తెలియజేశారు.సమాచారం అందుకున్న వెంటనే శ్రీనివాస్ మచ్చ స్పందించి, భారతదేశంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో సౌదీ అరేబియా తెలుగు సంఘం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, తెలంగాణ ప్రవాస భారతీయుల సలహా మండలి ఉపాధ్యక్షులు శ్రీ మందా భీమారెడ్డి గారితో కూడా మాట్లాడి, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించే అంశంపై సమన్వయం చేస్తున్నారు.

### మృతదేహాన్ని స్వదేశానికి పంపించేందుకు చర్యలు

మృతుడు రాకేష్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తరలించేందుకు భారత రాయబార కార్యాలయం, రియాద్ మరియు భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం, జెడ్డాతో సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టేందుకు శ్రీనివాస్ మచ్చ గారు కృషి చేస్తున్నారు.ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, మృతదేహాన్ని త్వరగా భారతదేశానికి పంపించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

### సాటా నాయకుల ప్రగాఢ సంతాపం

రాకేష్ మృతి పట్ల సౌదీ అరేబియా తెలుగు సంఘం వ్యవస్థాపకులు శ్రీ మల్లేషన్ గారు,



రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ గారు, సర్వాణి విద్యాధరణి గారు సౌదీ అరేబియా కార్యవర్గ ప్రధాన సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంఘం తరఫున కృషి చేస్తామని శ్రీనివాస్ మచ్చ భరోసా ఇచ్చారు. అలాగే, ఈ విషయంలో అవసరమైన సహకారం అందిస్తున్న భారత రాయబార కార్యాలయం, రియాద్ మరియు భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం, జెడ్డా మరియు తెలంగాణ ప్రభుత్వానికి సౌదీ అరేబియా తెలుగు సంఘం తరపున శ్రీనివాస్ మచ్చ గారు, వ్యవస్థాపకులు శ్రీ మల్లేషన్ గారు కృతజ్ఞతలు తెలిపారు.మృతుని కుటుంబానికి సౌదీ అరేబియా తెలుగు సంఘం రియాద్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి అండగా నిలుస్తుందని స్పష్టం చేసింది. సౌదీ అరేబియా తెలుగు సంఘం, రియాద్.

# రాజకీయ విలువలను దిగజారుస్తున్న పాలక పార్టీలు

## చట్టసభలకు వన్నెతెచ్చిన ప్రజానాయకుడు కామ్రేడ్ ఓంకార్

## ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం

## ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**మన దునియా,నర్సంపేట:అక్టోబర్ 17**

నర్సంపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నాయని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అమరజీవి కామ్రేడ్ ఓంకార్ చూపిన పోరాట మార్గమే ఆదర్శమని పేర్కొన్నారు.వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకుడు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 18వ వర్ధంతిని నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నుంచి అంగడి సెంటర్‌లోని ఓంకార్ విగ్రహం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఓంకార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సభలో పెద్దారపు రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ పాలనలో ప్రజాస్వామ్య హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతోందని, రాజ్యాంగ విలువలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ హక్కుల కోసం పోరాడితే నిర్బంధాలకు గురిచేస్తున్నారని, ప్రభుత్వాలను ప్రశ్నించడమే నేరంగా పరిగణించే పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, రైతులు, సామాన్య ప్రజల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీవితాంతం నిస్వార్థంగా పోరాడిన మహానాయకుడు కామ్రేడ్ ఓంకార్ అని




కొనియాడారు. చట్టసభల్లో ప్రజల గొంతుకగా నిలిచి, తన వాగ్ధాటితో 'అసెంబ్లీ



టైగర్'గా గుర్తింపు పొందారని గుర్తుచేశారు. ఓంకార్ ఆశయాలు, త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ, సింగతి మల్లికార్జున్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి, కేశెట్టి సదానందం, బుడిమె సురేందర్, గాజుల వెంకటయ్య, దామ సాంబయ్య, జన్ను రమేష్, అల్లి సాబ్, అనుమాల రమేష్, పేరబోయిన ఐలోని, గీసపాక కొమురయ్య, కర్ని సాంబయ్య, పెద్దారపు కుమారస్వామి, నాగెల్లి భాస్కర్, ఉప్పుల పద్మ, బక్కయ్య, రామన్న, రాకేష్, ఏఐసీటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు సిరిబొమ్మల భాస్కర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

## నీటి వనరులు వృధా కాకుండా గట్టి నిఘా కొనసాగించాలి : కలెక్టర్






**ఉమ్మడి,నిజామాబాద్,జిల్లా మన దునియా బ్యూరో :**

ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ నిరంతర పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంట సాగు చేయవద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మున్సిపల్ కమిషనర్లు,మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ.ఎస్,గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో తాగునీటి సరఫరా,పంటల సాగు పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయోగపడుతున్న నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలను ఏదోవిధంగా కాపాడుకోగలిగినా రబీలో పంటలకు సాగునీరు అందించడం కష్టతరంగా మారుతుందని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున తగినంత విద్యుత్ ఉత్పత్తి జరుగక, పంటలకు కరెంటు సరఫరాకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జలాశయాలలో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వచ్చే పది నెలల వరకు నిజామాబాద్ నగరం సహా అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా ప్రైవేట్ వ్యాపారులను, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి జాగ్రత్తలు సూచించారు. ఖరీఫ్ లో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వరి పంటకు ప్రస్తుతం మార్కెట్ మంచి గిట్టుబాటు ధర పలుకుతోందని, దిగుబడులు కూడా ఆశించిన మేరకు చేతికి అందుతున్నాయని అన్నారు. అయితే రైతులు తమ పంటను నగదు పద్ధతిన విక్రయించాలని అన్నారు. గతంలో రైతుల నుంచి పంట సేకరించి నగదు చెల్లించకుండా పలువురు వ్యాపారులు మోసగించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, నగదు చెల్లింపులు వెంటదివెంట జరిపే వారికే ధాన్యం విక్రయించాలని హితవు పలికారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని సంబంధిత అధికారులను బాధ్యులుగా పెంగణస్తామన అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చోట మరమ్మతులు, తాగునీటి సరఫరా పనులు వేగంగా చేపట్టేలా చూడాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అవసరమైన చోట తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప కొత్త బోర్లను తవ్వించకూడదని అన్నారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని, జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలతో ఎండిపోతున్న పంటలు..

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణం

### రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం: బీఆర్ఎస్ నాయకుల విమర్శ



**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 17:**

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలు తీవ్రతరం కావడంతో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పంటలు చేతికొచ్చే కీలక సమయంలో వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ కోతల వల్ల పంటలకు సకాలంలో నీరు అందక ఎండిపోయే ప్రమాదం నెలకొందని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు అర్ధరాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి పంటలకు నీరు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. విద్యుత్ హెచ్చుతగ్గుల కారణంగా మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలు దెబ్బతిని రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

**ఎల్ నినో కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం!**

విద్యుత్ కోతలకు వాతావరణ పరిస్థితులను సాకుగా చూపి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోలేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. వర్షపాతం తగ్గే అవకాశాలు, విద్యుత్ డిమాండ్ పెరిగే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో విద్యుత్ సరఫరాను నిర్వహించడంలో విఫలమైందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు చేపట్టామని గుర్తుచేశారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరా, పంపిణీ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**సింగరేణిని కాపాడాలి.. విద్యుత్ సంక్షోభాన్ని నివారించాలి**

తెలంగాణ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించకపోతే విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడుతూ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు సరఫరా నిరంతరాయంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**రైతులను ఆదుకోవాలి.. కరెంట్ కోతలను అరికట్టాలి**

రాష్ట్రంలో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని, విద్యుత్ కోతలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి తగిన సహాయం అందించాలని కోరారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వ్యవసాయ రంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం వెంటనే చక్కదిద్ది, పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఉట్నూర్‌లో బీఆర్ఎస్‌లోకి ఆదివాసీల భారీ చేరికలు

## కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్ష.. భూక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో పార్టీలో చేరిన యువత, మహిళలు

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 17:**

ఉట్నూర్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఆదివాసీ, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. ఉట్నూర్ మండలంలోని పలు ఆదివాసీ గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరి, పార్టీకి తమ మద్దతు ప్రకటించారు.మండలంలోని తాటిగూడ, చెరువుగూడ, జెన్నగూడ, తేజాపూర్, నాగపూర్, రాంనగర్, కొత్తగూడ, న్యాకోలాంగూడ గ్రామాలకు చెందిన పలువురు ఆదివాసీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీల ఆత్మగౌరవం, సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజన విద్యార్థులకు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల ద్వారా విద్యావకాశాలు కల్పించడం, రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతులకు అండగా నిలవడం, అర్హులకు ఆసరా పింఛన్లు అందించడం వంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రయోజనం చేకూర్చాయని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆదివాసీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆదివాసీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఉట్నూర్ మండలంలోని పలు గ్రామాల నుంచి ఆదివాసీ యువత, మహిళలు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రవాణాశాఖ నుంచి ఇద్దరు హోంగార్డుల సరెండర్?

### నిజామాబాద్? జిల్లా రవాణా శాఖ నుంచి ఇద్దరు హోంగార్డులను మాతృశాఖకు సరెండర్? చేశారు.




**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ నుంచి ఇద్దరు హోంగార్డులను మాతృశాఖకు సరెండర్? చేశారు. ఈ మేరకు డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్? కమిషనర్? దుర్గాప్రమీల డీటీసీ దుర్గ ప్రమీల వివరాలు నిజామాబాద్ ఏసీబీ హోమ్ గార్డ్స్ అవినీతి ఆరోపణల నేపథ్యంలో..కొన్నేళ్లుగా ఆర్టీఏ పరిధిలోని ఆర్మూర్? యూనిట్?లో హోంగార్డు బి. దశరథ్? పనిచేస్తుండగా.. మరో హోంగార్డు భాస్కర్? ఉమ్మడి జిల్లా మొబైల్? స్క్వాడ్?లో విధుల్లో ఉన్నారు. వీరిద్దరిపై వస్తున్న అవినీతి ఆరోపణలు వచ్చాయని.. విచారించిన అనంతరం వారిని వారి మాతృశాఖ అయిన నిజామాబాద్? కమిషనరేట్?కు సరెండర్ చేశామని కమిషనర్? తెలిపారు. 2008, ఆ తర్వాత రిక్రూట్?మెంట్? అయిన ఈ హెంగార్డులు కొన్నేళ్లుగా ఆర్టీఏ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్నారని.. వీరిపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# ప్రభుత్వానికి ముందు చూపు లేకనే విద్యుత్ కోతలు







ఎలెనినో వల్ల సమస్య ఉంటుందని

6 నెలల ముందే తెలిసినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు

గత ప్రభుత్వాన్ని విమర్శించడం పై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారంపై పెట్టడం లేదు

ఈ పంట కి నీళ్ళు ఇవ్వాలి, యాసంగి పంటకి ప్రణాళిక తయారు చేయాలి

లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

రైతుల ధర్నాలో ఎమ్మెల్యే నిరసన:

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

రైతులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనత పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ల ఆధ్వర్యంలో సబ్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా చేయటం జరిగింది. అనంతరం విద్యుత్ రాజు గారికి సాల్య నాయక్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు, బీజేఎల్పీ ఉపనేత శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందు చూపు లేకనే రైతులు విద్యుత్ కోతలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలెనినో వల్ల సమస్య ఉంటుందని 6 నెలల ముందే తెలిసినా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదనీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వాన్ని విమర్శించడం పై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారంపై పెట్టడం లేదనీ అన్నారు. ఈ పంట కి నీళ్ళు తప్పనిసరిగా ఇవ్వాలనీ , యాసంగి పంటకి క్యాబ్ ప్రణాళిక ఇప్పుడే తయారు చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనీ అన్నారు.

# వరంగల్‌లో ఐటీ టవర్ల ఏర్పాటుకు కృషి

ఉమ్మడి వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

భద్రకాళి అమ్మవారి నూతన రథాన్ని ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే నాయిని

పద్మాక్షి, భద్రకాళి, వేయిస్తంభాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**మన దునియా,హనుమకొండ: అక్టోబర్ 17**

హనుమకొండ:చారిత్రక వరంగల్ నగరాన్ని ఐటీ రంగంలో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. వరంగల్, హనుమకొండ నగరాల్లో ఐటీ టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక రంగాల్లో వరంగల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. శనివారం హనుమకొండలో నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ రెండో ఎడిషన్‌ను ప్రారంభించిన అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి మంత్రి పలు ప్రముఖ ఆలయాలను సందర్శించారు. తొలుత పద్మాక్షి అమ్మవారిని దర్శించుకుని హోమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వరంగల్ నగర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే శ్రీ భద్రకాళి అమ్మవారి నూతన రథ నిర్మాణ పనులు పూర్తికావడంతో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని లాగి ప్రారంభించారు. అమ్మవారి రథం మాడవీధుల్లో ఊరేగింపునకు సిద్ధం కావడం ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. భద్రకాళి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

**చారిత్రక ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

అనంతరం మంత్రి, ఎమ్మెల్యే వేయిస్తంభాల దేవాలయాన్ని సందర్శించి శ్రీ రుద్రేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి వద్ద కూడా పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ నగరం కాకతీయుల చారిత్రక వైభవానికి, ప్రాచీన ఆలయాలకు నిలయమని






కొనియాడారు. వారసత్వ సంపదను పరిరక్షించడంతో పాటు ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ఐటీ టవర్ల ఏర్పాటుకు చర్యలు**

వరంగల్, హనుమకొండ నగరాల్లో ఐటీ టవర్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, సంబంధిత ప్రతిపాదనలను పరిశీలించి ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. వరంగల్ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమా రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆయా ఆలయాల అధికారులు, ప్రధాన అర్చకులు, పురోహితులు మంత్రి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

# నిజామాబాద్ ట్రాఫిక్ ట్రాఫిక్ సిఐ, సురేశ్ కుమార్




**నిజామాబాద్ జిల్లా మన దునియా**

నిజామాబాద్ ట్రాఫిక్ హెచ్ ఓ ఎన్. సురేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న ప్రసాద్ మహిళా పోలీస్టేషన్ హెచ్ వో బదిలీ అయ్యారు.దీంతో సౌత్ రూరల్ సీఐగా పనిచేసిన సురేశకుమార్ను ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేయడంతో ఆయన కొత్త బాధ్యతలు చేపట్టారు.

# కొత్త తిరుపతి క్షేత్రానికి భక్తుల సౌకర్యార్థం బస్సు సేవలు పునఃప్రారంభం ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం

**నిజామాబాద్ జిల్లా మన దునియా :తూంపల్లి, అక్టోబర్ 17:**

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తూంపల్లి గ్రామ పరిధిలోని ఎదురుకొండపై వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ ఎదురుకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం బస్సు సేవలను దేవదాయ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పునఃప్రారంభించారు. ఈ బస్సు సేవలతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యం కలగనుంది.

**ప్రతి శనివారం నిజామాబాద్ నుంచి ప్రత్యేక బస్సు**

నిజామాబాద్ నుంచి ప్రతి శనివారం ఉదయం 7 గంటలకు బయలుదేరే బస్సు ధర్పల్లి, సిరికొండ, తూంపల్లి మీదుగా స్వామివారి కొండకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటలకు కొండపై నుంచి బయలుదేరి నిజామాబాద్‌కు చేరుకుంటుంది. ఈ బస్సు సదుపాయం వల్ల నిజామాబాద్‌తో పాటు కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రయోజనం చేకూరనుంది.

**ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం**

భక్తుల సౌకర్యార్థం బస్సు సేవలను పునఃప్రారంభించడంతో పాటు, ప్రతి శనివారం దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదంగా భోజనం స్వీకరించవచ్చు.

**40 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం**

సుమారు నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం స్వామివారి మహిమలకు ప్రసిద్ధి చెందింది. స్థానికంగా ప్రచారంలో ఉన్న కథనం ప్రకారం, సుమారు 40 సంవత్సరాల క్రితం పుట్టుకతోనే చూపులేని ఓ గిరిజనుడికి స్వామివారు కలలో కనిపించి, తాను సూచించిన స్థలంలో శిలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించాలని తెలిపినట్లు చెబుతారు. ఆ గిరిజనుడు స్వామివారి సూచన మేరకు ప్రతిష్ఠాపన చేసి పూజలు నిర్వహించగా చూపు వచ్చిందని భక్తులు విశ్వసిస్తారు. అప్పటి నుంచి ఈ క్షేత్రం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.

**భీష్మ ఏకాదశి సందర్భంగా వైభవంగా బ్రహ్మోత్సవాలు**

తూంపల్లి గ్రామానికి తూర్పు దిశలో ఉన్న ఎదురుకొండపై ప్రకృతి అందాల మధ్య కొలువుదీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం ప్రశాంతమైన వాతావరణంలో అలరారుతోంది. మాఘమాసంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని నిర్వహించే బ్రహ్మోత్సవాలు, జాతర, కల్యాణ మహోత్సవం, రథోత్సవాలకు మూడు జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుంటారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే వెంకటాచలపతిగా స్వామివారు ప్రసిద్ధి చెందారు. అటువంటి పవిత్ర పుణ్యక్షేత్రానికి బస్సు సేవలను పునఃప్రారంభించడంతో పాటు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమిటీ సభ్యుల పాల్గొనడంబస్సు సేవల పునఃప్రారంభ కార్యక్రమంలో దేవదాయ కమిటీ సభ్యులు కేతావత్ సంతోష్, పల్లె మహిపాల్, రాజు, ప్రశాంత్, సాగర్, వెంకట్ చారి, శివ, రాంచందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవదాయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తులందరూ బస్సు సదుపాయాన్ని వినియోగించుకుని స్వామివారిని దర్శించుకోవాలని, ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.




# ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం

**మన దునియా, అక్టోబర్ 17,మంచిర్యాల జిల్లా**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ప్రముఖ సామాజిక కార్యకర్త, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పేరం రాజశేఖర్ చాటిచెప్పారు. పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన సునర్కర్ మల్లేష్ ప్రమాదవశాత్తు వెన్నెముకకు గాయమై మంచానికే పరిమితం కావడంతో ఆయన కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న పేరం రాజశేఖర్ దసరా పండుగ సందర్భంగా తన బృందంతో కలిసి మల్లేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పండుగను సంతోషంగా జరుపుకునేందుకు దాతల సహకారంతో నిత్యావసర సరుకులు, నూతన దుస్తులతో పాటు కొంత నగదును అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా పేరం రాజశేఖర్ మాట్లాడుతూ.. అనుకోని ప్రమాదంతో జీవితం కష్టాల్లోకి నెట్టబడిన మల్లేష్ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకొచ్చి తమకు తోచిన సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంతపురి సునీల్‌కుమార్, ముద్దం పద్మారావు, వినోద్, ఎండీ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఆదివారం
అక్టోబరు 18, 2026

# అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవు సీపీ సాయిచైతన్య వెల్లడి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



అక్రమంగా వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. అక్రమంగా వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్? కమిషనరేట్? పరిధిలో నిజామాబాద్ పోలీస్ శనివారం పలు ప్రాంతాల్లో వ్యాపార సంస్థలపై మెరుపు దాడులు నిర్వహించారు.

**ఏకకాలంలో 67 ప్రాంతాల్లో తనిఖీలు..**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్?, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో ప్రజలను అధిక వడ్డీల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ, అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేకంగా పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సంబంధిత వడ్డీ వ్యాపారుల ఇళ్లతో పాటు అనుమానిత ప్రదేశాల్లోనూ తనిఖీలు చేపట్టారు. కమిషనరేట్ పరిధిలో మొత్తం 67 ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించగా, 42 ప్రాంతాల్లో చెక్కులు, ప్రామిసరీ నోట్లు, నగదు తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ వ్యాపారుల సంబంధించిన వారి ఇండ్లలో సోదాలు నిర్వహించారు. అక్రమవడ్డీ వ్యాపారాలకు సంబంధించిన ఆధారాలపై పోలీసులు పరిశీలన చేపట్టి , నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

**కఠినచర్యలు తీసుకుంటాం..**

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తూ, అప్పులు తీసుకున్న వారిని వేధించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టవిరుద్ధమైన వడ్డీ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు, దాడులు నిరంతరం కొనసాగిస్తామన్నారు. అప్పుల పేరుతో ప్రజలను బెదిరించడం, బలవంతంగా చెక్కులు లేదా ఇతర పత్రాలు తీసుకోవడం, చట్టవిరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేయడం నేరమన్నారు. అక్రమంగా వడ్డీలు వసూలు చేసేవారి వివరాలు తెలిస్తే పోలీస్?శాఖకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు.






# చిలకలూరిపేట జనసేన యువ నాయకులు ??

## శ్రీ మండలనేని చరణ్ తేజ గారి సహకారంతో ??

26వ వార్డు జనసేన--కూటమి అభ్యర్థిగా శ్రీమతి అన్నపరెడ్డి దీప్తి గారి నామినేషన్ దాఖలు!చిలకలూరిపేట మున్సిపాలిటీ 26వ వార్డులో కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా, మన అన్నపరెడ్డి సుదర్శన్ (=వీసుధా )గారి సతీమణి శ్రీమతి అన్నపరెడ్డి దీప్తి గారు ఈరోజు తమ నామినేషన్ దాఖలు చేశారు.ప్రజల ఆశీస్సులతో, జనసేన పార్టీ ఆశయాలతో ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి అడుగుపెట్టారు.

# జిల్లా యూత్ ప్రెసిడెంట్ బోర్డుతో రయ్.. రయ్..!

**నంబర్ ప్లేట్ ఏది సారూ..?**
**సామాన్యులకు చలాన్లు.. నేతలకు మినహాయింపులా?**
**పదవి ఉంటే ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదా?**
**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**
**మన దునియా,వరంగల్: అక్టోబర్**
**జిల్లా యూత్ ప్రెసిడెంట్ బోర్డుతో రయ్.. రయ్..!**
**నంబర్ ప్లేట్ ఏది సారూ..?**
**సామాన్యులకు చలాన్లు.. నేతలకు మినహాయింపులా?**
**పదవి ఉంటే ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదా?**
**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**







**మన దునియా,వరంగల్ జిల్లా: అక్టోబర్ 17**

చట్టం ముందు అందరూ సమానమే అంటారు.. కానీ ఆచరణలో మాత్రం కొందరికి నిబంధనలు వర్తించవా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నగరంలో ఓ వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ లేకుండా, కేవలం 'డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసిడెంట్' అనే బోర్డుతో తిరుగుతున్నట్లు ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. సామాన్య వాహనదారులు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డెక్కితే చలాన్లు విధించే ట్రాఫిక్ పోలీసులు.. రాజకీయ పదవిని సూచించే బోర్డుతో తిరుగుతున్న ఈ వాహనాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పదవి పేరుతో బోర్డు పెట్టుకుంటే ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు లభిస్తుందా? అని నిలదీస్తున్నారు.

**చట్టం సామాన్యులకేనా..?**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్యులపై చర్యలు తీసుకునే అధికారులు, ఇలాంటి వాహనాల విషయంలోనూ అదే కఠినత్వాన్ని ప్రదర్శించాలని ప్రజలు కోరుతున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్నంత మాత్రాన చట్టానికి అతీతులు కారని, నిబంధనలు అందరికీ సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆ యూత్ ప్రెసిడెంట్ ఎవరు..?**

అసలు ఆ వాహనం ఎవరిది? 'డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసిడెంట్' పేరుతో బోర్డు ఏర్పాటు చేసుకున్న వ్యక్తి ఎవరు? వాహనానికి రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఎందుకు లేదు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఈ వ్యవహారంపై ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి, వాహనాన్ని గుర్తించి, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ అధికారులు స్పందిస్తారా? లేక పదవి బోర్డు చూసి చూసీచూడనట్లు వదిలేస్తారా? అన్నది వేచి చూడాలి. చట్టం ముందు అందరూ సమానమే అంటారు.. కానీ ఆచరణలో మాత్రం కొందరికి నిబంధనలు వర్తించవా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నగరంలో ఓ వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ లేకుండా, కేవలం 'డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసిడెంట్' అనే బోర్డుతో తిరుగుతున్నట్లు ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. సామాన్య వాహనదారులు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డెక్కితే చలాన్లు విధించే ట్రాఫిక్ పోలీసులు.. రాజకీయ పదవిని సూచించే బోర్డుతో తిరుగుతున్న ఈ వాహనాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పదవి పేరుతో బోర్డు పెట్టుకుంటే ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు లభిస్తుందా? అని నిలదీస్తున్నారు.

**చట్టం సామాన్యులకేనా..?**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్యులపై చర్యలు తీసుకునే అధికారులు, ఇలాంటి వాహనాల విషయంలోనూ అదే కఠినత్వాన్ని ప్రదర్శించాలని ప్రజలు కోరుతున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్నంత మాత్రాన చట్టానికి అతీతులు కారని, నిబంధనలు అందరికీ సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆ యూత్ ప్రెసిడెంట్ ఎవరు..?**

అసలు ఆ వాహనం ఎవరిది? 'డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసిడెంట్' పేరుతో బోర్డు ఏర్పాటు చేసుకున్న వ్యక్తి ఎవరు? వాహనానికి రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఎందుకు లేదు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఈ వ్యవహారంపై ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి, వాహనాన్ని గుర్తించి, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ అధికారులు స్పందిస్తారా? లేక పదవి బోర్డు చూసి చూసీచూడనట్లు వదిలేస్తారా? అన్నది వేచి చూడాలి.

# జీఎం ఆఫీస్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**మన దునియా, అక్టోబర్ 17,మంచిర్యాల జిల్లా**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ: ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ సేవ అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయంలో శనివారం రోజున బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జీఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులందరూ కలిసికట్టుగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ 'సేవా' అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ హాజరయ్యారు. ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలతో కలిసి ఆటపాటలతో వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ...ప్రకృతిలో లభించే రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, పూలనే దైవంగా పూజించే గొప్ప సాంప్రదాయం ఒక్క మన తెలంగాణ నేలకే సొంతం. ప్రకృతిని, స్త్రీ శక్తుల్ని గౌరవించే ఏకైక పండుగ బతుకమ్మ. ఈరోజు జీఎం ఆఫీస్ ఆడపడుచులందరూ ఒకే కుటుంబంలా చేరి, బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని సంబరాలను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. అనంతరం ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ. బతుకమ్మ పండుగ అనేది కేవలం సంబరం మాత్రమే కాదు, అది మన ఐక్యతకు, స్నేహభావానికి నిదర్శనం. ప్రకృతికి మానవాళికి ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. చెరువులు నిండి, పూలవనాలు వికసించే ఈ శరదృతువులో ఆడపడుచులందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలి. సంస్థలోని మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జి. ఎల్. ప్రసాద్, శాంతికని ఏజెంట్ సంతోష్ కుమార్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పిఓ సత్యనారాయణ, లేడీస్ క్లబ్ సభ్యులు శ్రీమతి లక్ష్మి రఘుకుమార్ జిఎం సేఫ్టీ, శ్రీమతి వాసవి జిఎల్ ప్రసాద్, శ్రీమతి పద్మప్రియ ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఏజీఎం ఎఫ్ అండ్ ఏ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సిహెచ్, సృజనగీతిక, ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ టి జ్యోతి, జిఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం






తెలంగాణ రాష్ట్ర ప్రజలకు
సద్దుల బతుకమ్మ
మరియు
దసరా
శుభాకాంక్షలు
ఆకుల అక్షయ్
ముదిరాజ్

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఆదివారం
అక్టోబరు 18, 2026




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com